

'టగ్ ఆఫ్ వార్ నేషనల్ ఛాంపియన్‌షిప్' పోటీలలో మూడవ స్థానం పొందిన నెల్లూరు నేతాజీ ప్రైవేట్ హైస్కూల్ విద్యార్థిని వాలిలాల వరలక్ష్మిని సత్కరిస్తున్న నెల్లూరు సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ నారాయణరెడ్డి ప్రక్కన నేతాజీ స్కూల్ నిర్వాహకుడు సుబ్బారెడ్డి వున్నారు.

శ్రీహరి ధిక్కార స్వరం విన్పించారు. నాయు కత్వం ధోరణి మారాలని పిలుపు ఇచ్చారు. అది చూసి చిన్నా చితకా వారు కూడా విమర్శలకు మళ్లుకున్నారు. చంద్రబాబు గదిలో అంతరంగికంగా జరిగిన ఈ చర్చలు, విమర్శలు కూడా పత్రికలకెక్కాయి. తెలుగు దేశం లోపల ఏదో జరిగి పోతుందన్న భావన ప్రచారమైనది. దానితో అందరి లోను కలవరం. మరొక సీనియర్ నేత ఎర్రంనాయుడు చంద్రబాబు గౌరవం కాపా డడానికి విఫల ప్రయత్నం చేస్తూ ప్రకటన లిచ్చారు. ఈ పరిణామాల ఫలితంగా స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన సం తోషం మాయమై, అందరిలోనూ ఆందో ళన, ఆదుర్దా గూడు కట్టుకున్నాయి.

## కెకె కన్ను

మొదటి పేజీ కొరవ

ఆలోచన కల్గింది ఆయనకు. లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు రావచ్చు అనే ప్రచా రం జరుగుతున్నది కాబట్టి, ఆ ఎన్నికలలో తాను ఏదో ఒకచోట నుంచి పోటీచేసి, తన రాజకీయ జీవితంలో వున్న మచ్చను తొలగించుకోవాలని ఆశ పడుతున్నారు కెకె. రాజ్యసభకు గెలిచి మూడు నెలలు కూడా కాకముందే లోక్‌సభ ఎంపిక ఆలో చన చేయడం నవ్వులాటగా కన్పించవచ్చు కానీ, ఆయన మదిలో ఆ కోరిక మెదలు తున్నదన్న మాట మాత్రం నిజం. తెలంగా ణాలో ఏదో ఒక జిల్లా నుంచి తాను పోటీ చేయడానికి అనుకూలమైన నియోజక వర్గాన్ని ఇప్పటి నుంచే గుర్తించి, తగిన రీతిలో సిద్ధం కావాలని తలపోస్తున్నా రాయన. తన అంతరంగికులతో ఆ ముచ్చట గురించి చర్చిస్తున్నారు కూడా.

## కలకలం

మొదటి పేజీ కొరవ

వందలాది ఎకరాల భూములున్నాయి. ఎన్టీఆర్ హయాం నుంచి మంత్రిగా వుంటూ, ఏ మాత్రం విమర్శలకు అవ కాశం ఇవ్వకుండా, ఎవరూ తనను వేలెత్తి చూపే పరిస్థితి తలెత్తకుండా నేర్పుగా పోగే సిన ధనాన్ని రంగారెడ్డి జిల్లాలో భూముల మీద పెట్టుబడి పెట్టారాయన. హైదరాబాద్ పరిసరాలలో ఆయనకు వందలాది ఎక రాల భూములున్నాయి. తోటల పెంపకం కోసం, వ్యవసాయం కోసం కొనుగోలు చేసిన ఆ భూములన్నీ ఇప్పుడు కోట్ల రూపాయల విలువ సంతరించుకున్నాయి. దేవేంద్రగౌడ్ మొత్తం ఆస్తుల విలువ ఎన్ని వందల కోట్ల రూపాయలు వుంటుందో ఎవరూ లెక్కించి చెప్పలేని స్థాయికి పెరిగి పోయింది ఆయన సంపద. రాజకీయా లలో డబ్బుకున్న విలువ ఏమిటో చంద్ర బాబు నాయుడుకు ఒకరు చెప్పవలసిన పరిస్థితి లేదు.

బిసి నేతగా గుర్తింపు, తెలంగాణా వాదిగా ప్రచారం, ఎన్నికలలో ఎంతైనా క్రుమ్మరించగల తెగింపు, ప్రాణం పెట్టే అనుచరుల గుంపు కల్గిన దేవేంద్రగౌడ్‌ను వదలుకుంటే తెలుగుదేశం పార్టీ ప్రమా దంలో పడిపోతుందన్న అభిప్రాయంతోనే చంద్రబాబు ఆయనతో రాజీకి సిద్ధపడ్డా డన్నది పరిశీలకుల అభిప్రాయం.

ఇది జరిగిన వెంటనే మరొక సీని యర్ తెలంగాణా నాయకుడు కడియం


అరవింద్ నేత్రాలయ, మీనాక్షి డయాబిటిస్ & ఎండోక్రైనాలజి సెంటర్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ (నెల్లూరు)కు

రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు

1. G.O.Ms.No.162, HM & FW (K.1) Dept.,Dated : 23-05-2005
2. G.O.Ms. No. 477, HM & FW (K.1) Dept.,Dated : 30-08-2005



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల ఉద్యోగులు ... వైద్య ఖర్చులను వాపసు (రీ ఇంబర్స్) పొందే సదావకాశం.

కళ్ళకు సంబంధించిన అన్ని వ్యాధుల పరీక్షలకు మరియు శస్త్రచికిత్సలకు, ఎండోక్రైనాలజీ (డయాబిటిస్, థైరాయిడ్ మరియు ఇతర హార్మోను వ్యాధులు)కి సంబంధించిన అన్నిరకాల పరీక్షలకు అయ్యే ఖర్చులకు రీఇంబర్స్ పొందవచ్చును.

అత్యాధునిక, ఆరోగ్య సేవలకై మీకుచేరువలో

డా॥ ఎ.శాంతికుమార్ రెడ్డి, M.S.,
కంటి వైద్యనిపుణులు
(FGO, FPSM అరవింద్ కంటి ఆసుపత్రి, మదురై)
☎ : 2329639

డా॥ పి. మీనాక్షిసుందరి, M.D.,
డయాబిటిస్ & హార్మోనల్ థెరపి స్పెషలిస్టు
లైఫ్ మెంబర్, ఎండోక్రైనాలజీ సొసైటి ఆఫ్ ఇండియా
మెంబరు : ఆర్.యస్.యస్.డి.ఐ.
ఎక్స్‌రెసిడెంట్: యస్.వి.ఆర్.యం.యస్., తిరుపతి
☎ : 2336468

JMM ADS/94412 06879

16/2-269, స్వతంత్ర పార్కువీధి, సాయిబాబాగుడిదగ్గర, గాంధీ నగర్, పొగతోట, నెల్లూరు-1



సుగుణమ్మను సర్పంచ్ చేద్దాం - బుచ్చి అభివృద్ధికి బాటలు వేద్దాం!



శ్రీ ఇప్పగుంట కృష్ణారెడ్డి, సుగుణమ్మ దంపతులు



శ్రీ నారా చంద్రబాబు నాయుడు



శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



శ్రీ ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి

జిల్లాలో బుచ్చి చరిత్ర ఘనం. అతిరథ మహారథులైన వుద్దండ రాజకీయనాయకులకు జన్మనిచ్చిన గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న ఏకైక లక్ష్యంతో... ముందుకొస్తున్న... మధ్య తరగతి మహిళ... మీరు పిలిస్తే పలికి... మీ పనులు చేసిపెట్టే కార్యశీలి, సంఘసేవా తపన... ఆధ్యాత్మిక భక్తి, భావాలు మెండుగాగల గృహిణి

శ్రీమతి ఇప్పగుంట సుగుణమ్మను

తెలుగుదేశం, మిత్రపక్షాలు బలపర్చి బుచ్చి సర్పంచ్ బరిలో నిలబెట్టాయి.

సుగుణమ్మను గెలిపిద్దాం - బుచ్చి రాజకీయ చరిత్రలో పని చేసే సర్పంచ్‌ను ఎన్నుకొని సరికొత్త అధ్యాయాన్ని సృష్టిద్దాం.

- అభిమానులు, శ్రేయోభిలాషులు


Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.